క్లుప్తంగా

రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

కొండమల్లేపల్లి : ఉమ్మడి గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి నిర్వహిస్తున్న పరీక్ష 23న ఆదివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ సి.విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టిక్కెట్‌తో పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని కోరారు..

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి : గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగాల సత్తెమ్మ, సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్ సంపూర్ణ, సునీత పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని, కుల వ్యవస్థకు మూలకారణమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నల్లగొండలో నిర్వహించే పూలే అంబేడ్కర్ జాతరకు సంబంధించిన కరపత్రాలను ప్రజా, కుల సంఘాల నాయకులతో కలసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 28న నల్లగొండ పట్టణంలోని ఎన్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబోయో జాతరకు మిర్యాలగూడ నుంచి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, హమీద్, శ్రీను, మల్లయ్య, పాండు, అయ్యూబ్, రామ్మూర్తి, రాజు, పాపారావు తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మాడుగులపల్లి: విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని చెరువుపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలి.. గ్రామానికి చెందిన పిన్నపురెడ్డి రామలింగారెడ్డి ఉదయం గేదెలను మోపేందుకు వాగు సమీపంలోని పొలాల్లోకి తోలుకెళ్లాడు. గేదెలు మేత మేస్తుండగా స్తంభం నుంచి బోరు మోటార్‌కు వెళ్లే విద్యుత్ తీగలు తెగి ఓ బర్రెపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రూ. 60 వేలకుపైగా నష్టపోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్

మిర్యాలగూడ : ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్, నీట్‌లను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేఎల్‌ఎన్ జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, నాయకులు కొర్ర సైదానాయక్, ముడావత్ జగన్‌నాయక్, తిరుమలేష్ పాల్గొన్నారు.

ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

దేవరకొండ : రంజాన్ పండుగను పురస్కరించుకొని దేవరకొండ పట్టణ శివారులో గల ఈద్గా వద్ద ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ పరిశీలించారు. ఈద్గా వద్ద చెత్తా చెదారం తొలగింపుతో పాటు పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. నేడు ఈద్గా వద్ద ప్రార్థనల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు ఆయన సూచించారు.వారి వెంట కౌన్సిలర్ రయిస్, పొన్నెబోయిన సైదులు,మున్సిపల్ సిబ్బంది గిరి, ఫసి, తదితరులున్నారు.

బంగారికుంటతండాలో భూగర్భ జలాల సర్వే

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారికుంట తండాలో శుక్రవారం సీఎం గిరివికాస్ పథకం కింద మంజూరైన బోర్ల ఏర్పాటుకు భూగర్భ జలాల సర్వేను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి శ్రీను నాయక్, డీఆర్‌డీఏ జియోలాజిస్ట్ నాగరాజు, ఎఫ్ఏ హరికృష్ణప్రసాద్, రంగా, రవి, రంగా, బాల, మహేందర్, స్వా మి, శ్రీను, హనుమ, హరి, సేవ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని మదర్సాలో శుక్రవారం రంజాన్ తోఫాను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, తహసీల్దార్ విశాలాక్షి, ఆర్ఐ యాదయ్య, మత పెద్దలు గౌస్, మైనొద్దీన్, నిరంజన్, ఖాలెద్, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, సుమతీరెడ్డి, ఎంపీటీసీలు శ్వేత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మాడుగులపల్లి : ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తుందని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మండలంలోని కుక్కడం గ్రామంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీతో కలిసి ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా ఆగామోత్కూర్‌లో సర్పంచ్ ఆగాఅఫ్జల్ స్థానిక ముస్లింలకు తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, బొమ్మకల్ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, బట్టు మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు పుట్ట పద్మ, సత్యనారాయణశర్మ, పాల్గొన్నారు.

చందంపేట : మండల కేంద్రంలోని పేద ముస్లిం కుటుంబాలకు వీడీఎన్ ఫౌండేషన్ చైర్మన్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ రంజాన్ తోఫాను శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 30 కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సదర్ కలీం, నవీద్, సోను, మగ్దూం, హాజీ, పాషా, ఉన్నారు.



చింతపల్లి : రంజాన్ తోఫాను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

హాలియా : రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇబ్రహీంపేట మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు.వార్డు కౌన్సిలర్ వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు సైదులు, జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, అంజాద్‌ఖాన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ అక్బర్‌ఖాన్, వెంకటయ్య, వెంకన్న, ఇబ్రహీంఖాన్, అయుబ్‌ఖాన్, షేక్ గౌస్, రహమత్ ఖాన్, సాదాక్ అలీ, షేక్ జానీ పాల్గొన్నారు.

డిండి : దేవేందరన్న యువసేన దేవరకొండ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని చెర్కుపల్లి, ఎర్రారం గ్రామాలలోని నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫాను దేవేందర్‌నాయక్ అందజేశారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్):కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, జెడ్పీటీసీ సూర్యభాషా నాయక్‌లు అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందజేసే తోఫాలను శుక్రవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, సర్పంచ్‌లు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, లీలావతి కోట్యానాయక్, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ రహీం, షేక్ సుభాని, ఇబ్రహీం, ముస్తాఫా, రసూల్, అఖీల్, షమ్సుద్దీన్ పాల్గొన్నారు.



మాడుగులపల్లి : మాట్లాడుతున్న ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ



హాలియా : రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

మిర్యాలగూడ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని ఇర్కిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కింద రూ.14. 43 లక్షలతో ఆధునీకరించిన తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందినిరవితేజ, జెడ్పీటీసీ లలితహాతీరాంనాయక్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ సైదులురెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు వీరకోటిరెడ్డి, ఎంపీటీసీ సైదులు, సర్పంచ్ నాగేంద్రశేఖర్, ఎంఈఓ బాలాజీనాయక్, సత్యం, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రావు, పంచాయతీరాజ్ ఏఈ సతీష్, నాయకులు ఎండీయూసుఫ్ పాల్గొన్నారు.

జంకుతండాలో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జంకుతండాలో రూ.15.20లక్షల వ్యయంతో పనులు పూర్తయిన మండల ప్రాథమిక పాఠశాలను, తెలంగాణ పల్లె ప్రగతి కింద రూ.18.60లక్షలతో నిర్మితమైన వైకుంఠధామాన్ని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ తరుపున రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళహనుమంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుకొండలు, సర్పంచ్‌లు మాలావత్ రవీందర్ నాయక్, బారెడ్డి అశోక్‌రెడ్డి, చౌగాని భిక్షంగౌడ్, ఎంఈఓ బాలాజీనాయక్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు ఒగ్గు జానయ్య, విజయ, భిక్షానాయక్ ఉనారు.



ఇర్కిగూడెంలో పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నూతన ఆవిష్కరణలు కనుగొనాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు తమ టాలెంట్‌ను ఉపయోగించి నూతన ఆవిష్కరణలు కొనుగొనాలని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భిక్షమయ్య అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ ఇన్నోవేషన్ అండ్ క్రియేటివిటీ డే లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు నూతన ఆవిష్కరణ కోసం కొంత సమయం కేటాయించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు చేయడంలో విద్యార్థులు ఎప్పుడూ ముందుండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్, వై హబ్ ఇంక్విల్యాబ్ నూతన ఆవిష్కరణలు చేసే వారికి తోడ్పాటునందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముక వక్త ఉత్తమ ఇన్నోవేటర్ ఎం.లలిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కొటయ్య, నరేందర్‌రెడ్డి, ఐ క్యూ ఏసి కో ఆర్డినేటర్ రామిరెడ్డి, శ్రావణి, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్రం విఫలం

దేవరకొండ : విభజన చట్టం మేరకు తెలంగాణకు అనేక హామీలిచ్చిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందాని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ పోరుయాత్రలో భాగంగా ఆరో రోజు శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని పద్మట్‌పల్లి నుంచి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శ్రామిక ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. అనంతరం మండల పరిధిలోని పాత్లావత్‌తండా , ఎల్లారెడ్డిబావి, ఇద్దంపల్లి, జిల్లేపల్లి, లచ్యతండా, కోమటితండా, బద్యతండా, కేశ్యతండా, జర్పులతండా, గొట్టిముక్కల గ్రామాల్లో పోరుయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రమావత్ అంజయ్యనాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, వెంకటరమణ, ఎండీ మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి, కనకాచారి, వెంకటయ్య, రామస్వామి, నాయకులు, కార్యకర్తలున్నారు.



పద్మట్‌పల్లిలో మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి



రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న శంకర్‌నాయక్, కిషన్‌నాయక్

దేవరకొండ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో 'హంజ కిషన్‌నాయక్ ట్రస్ట్' ద్వారా అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ కో–ఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కిషన్‌నాయక్ పండుగను పురస్కరించుకొని తోఫా అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం కిషన్‌నాయక్ మాట్లాడుతూ దాదాపు వెయ్యి కుటుంబాలకు రంజాన్ తోఫా కింద నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ జగన్‌లాల్, కేతావత్ బిల్యానాయక్, నేనావత్ ప్రవళిక, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి, ఈద్గా కమిటీ అధ్యక్షుడు అజీమొద్దీన్, ఫారూక్‌మౌలానా, సమీ, ఎండీ.ఇమ్రాన్, శ్రీధర్‌నాయక్, కుమార్‌నాయక్, ఇస్మాయిల్, ఖాజా, ఉమేర్, తదితరులు, పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యానికే మద్దతు ధర

చింతపల్లి : రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కుర్మేడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కుంభజ్యోతా శ్రీశైలం, వీరేటి మల్లేశ్, బాదేవల్లి నిరంజన్, నాదిరి రమేశ్, యాదయ్య పాల్గొన్నారు.

చందంపేట : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నేనావత్ లచ్చిరాంనాయక్, బ్యాంక్ సీఈఓ వేణుగోపాలచారి, డైరెక్టర్లు రాందాస్, ఏఈఓ శివరాం, హరికృష్ణ, పావని, రైతులు అంకుల్‌గౌడ్, శ్రీను, వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

మిర్యాలగూడ : కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని ఏఓ సేఫ్టీగ్రాఫ్ అన్నారు. శుక్రవారం అవంతీపురం మార్కెట్ యార్డులోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ సైదులుతో కలిసి సందర్శించి పరిశీలించి మాట్లాడారు. రైతులు ధాన్యంతో తేమ అధికంగా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలుకు కాంటాలు వేయడం జరుగుతుందన్నారు.

హోం మంత్రిని కలిసిన ముస్లిం, మైనార్టీ నేతలు



మంత్రి మహమూద్ అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

హాలియా : రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన చాంబర్‌లో అనుముల మండల బీఆర్‌ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సాగర్ ఉప ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలైన షాదీఖానా నిర్మాణం,సబ్సిడీ రుణాలు, కుట్టు మిషన్లు లోన్లు అందించి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. కలిసిన వారిలో ఎంపీపీ గౌరవ సలహాదారు పురుషోత్తం యాదవ్, ముస్లిం మైనార్టీ సంఘం జిల్లా నాయకులు అంజాద్‌ఖాన్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సైదులు యాదవ్, బొమ్ము సైదులు, ఫర్సోద్దీన్ పాల్గొన్నారు.

డాక్టర్ నాగమణి సేవలు వెలకట్టలేనివి

నాగార్జునసాగర్ : నియోజకవర్గ పరిధిలో పశువైద్యాధికారిగా నాగమణి అజ్మీరా చేసిన సేవలు వెలకట్టలేనివని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ యాదగిరి అన్నారు. శుక్రవారం డాక్టర్ నాగమణి అజ్మీరా వర్ధంతి సందర్భంగా భర్త డాక్టర్ కేశవ్ అజ్మీరా నందికొండ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధనశాఖ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు హాజరై డాక్టర్ నాగమణి అజ్మీరా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, రాజకొండారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నాగమణి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏడీ, వెటర్నరీ డాక్టర్లు

బీడీఎల్‌కు రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే భగత్

నిడమనూరు : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్)కు ఎంతో రుణపడి ఉన్నామని ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం అన్నారు. మండలంలోని ముకుందాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీడీఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.40లక్షలు వెచ్చించి నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. బీడీఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధులనుంచి 90శాతం నిధులు సాగర్ నియోజకవర్గంలోనే పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రాష్ట్ర విద్యా శాఖ పరిధిలోని పాఠశాలలకు వెచ్చించడం గొప్ప విషయం అన్నారు. అందుకు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విదంగా బీడీఎల్ సంస్థ ముకుందాపురం పాఠశాలకు రూ.40లక్షల ఇవ్వడానికి పటాన్ చెర్వు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి కృషి ఎంతో ఉన్నదని, సొంతూరు కోసం ఆయన చేసిన మంచి పనులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా బీడీఎల్ సీఎస్ఆర్ హెడ్ సత్యనారాయణ మాట్లాడుతూ ముకుందాపురంలో అందరూ ఐకమత్యంతో అభివృద్ధికి బాటలు వేసుకుంటున్నారన్నారు. గ్రామానికి చెందిన వ్యక్తిగా సీఐ వేణుగోపాల్‌రెడ్డి మారుమూల గ్రామం గురించి చెప్పి నిధులు వెచ్చించడానికి తమను ఒప్పించారని తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలే చదువుకుంటారని, వార సౌకర్యార్థం మరిన్ని మెరుగైన సౌకర్యాల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటు అందించాలన్నారు. అడిగిన వెంటనే రూ.40లక్షల ముకుందాపురం పాఠశాలకు వెచ్చించిన బీడీఎల్ సంస్థకు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరర్భంగా బీడీఎల్ సీఎస్ఆర్ హెడ్ సత్యనారాయణ, బీడీఎల్ అధికారి చక్రవర్తితో పాటు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డిలను ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. అనంతరం సర్పంచ్ కేశ శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భగత్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరీ, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, ఎంఈఓ బాలునాయక్, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రాం అంజయ్య, మధుబాబు, నర్సిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎస్‌కే సలీం, విద్యా కమిటీ చైర్మన్ కవిత, గండికోట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భగత్, బీడీఎల్ సీఎస్ఆర్ హెడ్



పటాన్ చెర్వు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

ఎమ్మెల్యేను ప్రశ్నించిన మహిళలు

మండలంలోని జంగాలగూడెంలో 'మన ఊరు – మనబడి' పథకంలో భాగంగా అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే భగత్‌ను గ్రామానికి చెందిన కొందరు మహిళలు తమ గ్రామానికి ఎవరూ ఏమీ చేయలేదని, తాగు నీరు మూడు రోజులకొకసారి వస్తుందని అనడంతో కొంత గందరగోళం నెలకొంది. వెంటనే ఎమ్మెల్యే మహిళలకు నచ్చజెప్పి, ఏ సమస్య ఉన్నా తనకు చెప్పాలని, తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో కొంత సద్దుమనిగింది. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, ఎంఈఓ బాలునాయక్, లకుమాల మధు, హన్మంతరావు, ఎంపీటీసీ సుగుణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి మృతి బాధాకరం



కృష్ణారెడ్డి చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

చందంపేట : బీఆర్‌ఎస్ నాయకుడు బైరెడ్డి కొండల్ రెడ్డి తండ్రి బైరెడ్డి కృష్ణారెడ్డి మృతి బాధాకరమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి దశదినకర్మలో గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్ నాయక్, దేవరకొండ ఎంపీపీ జాన్‌యాదవ్, కృష్ణయ్య, కొండల్‌రెడ్డి, జెడ్పీటీసీ బాలునాయక్, బిక్కునాయక్, మల్లేశ్‌యాదవ్, లాల్‌సింగ్, మహాలక్ష్మి, కేశవులు, బాలయ్య, గోపాలరెడ్డి, పాండు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికీ పథకాలు

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలందరికీ పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్‌ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన ×హాథ్ సే హాథ్ జోడో× యాత్ర శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని బండతెరపతండా, అజ్మీరాతండా, కిష్టాపురం, గూడూరు, బోట్యానాయక్‌తండాలో కొనసాగగా ఆయన మాట్లాడారు. బండ తెరపతండా, అజ్మీరతండాల మధ్య కాలువ ఉండడంతో రహదారి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అక్కడ కల్వర్టును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పద్మఅర్జున్, విక్టోరియాశ్రీనివాస్, ఎంపీటీసీలు ఇజ్రాయెల్, కట్టెబోయిన వెంకన్నయాదవ్, వెంకటరమణ, నాయకులు జానునాయక్, శ్రీనునాయక్, మాతృనాయక్, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అజ్మీరాతండాలో జోడో యాత్ర నిర్వహిస్తున్న బీఎల్‌ఆర్

లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

మిర్యాలగూడ టౌన్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపి మిర్యాలగూడ నగర కార్యదర్శి ఆవుల రోమన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఏబీవీపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లీకేజీ కుంభకోణం, రాజకీయ జోక్యం, ప్రభుత్వ పెద్దలపై విచారణ జరిపించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు చందు, ఉపేందర్, దత్తు, వంశీ, ఆఫవు , కిరణ్, ఉదయ్, సందీప్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



వింజమూరులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ప్రొఫెసర్ ఖాసీం, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ లలితబాయి, వైస్ ఎంపీపీ యాదయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఎమ్మెల్యే వినతి

దేవరకొండ : దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి అల్ట్రా స్కానింగ్ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి సీటీజీ మిషన్లు మంజూరు చేయాలని, డిండి ఆస్పత్రిని 50పడకల ఆస్పత్రిగా మార్చాలని మంత్రిని కోరారు. అంతేగాకుండా చింతపల్లి మండల పరిధిలోని కిష్టారాయినిపల్లి గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని ఆయన వినతిపత్రంలో మంత్రిని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

నర్సరీల పరిశీలన

మిర్యాలగూడ : మండలంలోని లావూడితండా, దుబ్బతండాల్లోని నర్సరీలను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పరిశీలించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీల్లో వంద శాతం మొక్కలు బతికేలా కృషి చేయాలన్నారు. ఎండిపోయిన మొక్కలను, అదేవిధంగా మొలకెత్తని విత్తనాలను తొలగించి కొత్త విత్తనాలను నాటి పెరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రైమరీ బెడ్స్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. దుబ్బతండాలో ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. ప్రతి కూలీకి రూ.272 కూలి వచ్చే విధంగా కొలతల ప్రకారం పనులను చేపట్టాలన్నారు.

ప్రజలను చైతన్యం చేయాల్సింది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ రాజకీయ లబ్ధి పొందుతోందని, దీనిపై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్సిన ఆవశ్యకత కమ్యునిస్టులపై ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు బీజేపీ శతవిధాలా ప్రయత్నిస్తోందని.. దాన్ని ప్రజాస్వామ్య వాదులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే ఎత్తుగడతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. దేశంలో ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని, కేరళ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తోందని తెలిపారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, చౌగాని సీతారాములు, మంగారెడ్డి, జగదీష్‌చంద్ర, గోవిందరెడ్డి, రామకృష్ణ, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.